డిఇఒ కార్యాలయాన్ని మార్చాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎంఆర్‌సి భవనంలో నిర్వహిస్తున్న జిల్లా విద్యాశాఖ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుందని, ప్రమాద స్థాయికి చేరుకున్న ఈ భవనంలో నుంచి కార్యాలయాన్ని మార్చాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో ఉండే 12 వేల మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల, వందలాది ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల సేవలు ఈ కార్యాలయంలో నిర్వహిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో పెచ్చులూడి వర్షపు నీటితో తడిసి ముద్దవుతున్నారన్నారు. రికార్డులు, కంప్యూటర్ల రక్షణ లేకుండా పోతోందన్నారు. ఉద్యోగులు బిక్కుబిక్కుమంటూ ఈ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారని, తక్షణమే ఈ భవనం నుంచి కార్యాలయాన్ని మార్చేందుకు కలెక్టర్, డిఇఒలు చర్యలు చేపట్టాలని కోరారు.

టిక్కెట్లు ఎవరికో...!

- నాలుగు చోట్ల సిట్టింగ్‌లపై వ్యతిరేకత
- కొత్తగా నియమించిన సమన్వయకర్తలకు ఖరారయ్యేనా?
- నేడు వైసిపి అభ్యర్థుల జాబితా విడుదల

రాబోవు ఎన్నికల్లో వైసిపి తరుపున పోటీ చేయనున్న ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితా శనివారం వెలువడనుంది. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పులివెందులలో ప్రకటించనున్నారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలకు సంబంధించిన అభ్యర్థుల పేర్లను ప్రకటించనుండటంతో సిట్టింగ్‌లు, సమన్వయకర్తలు, ఆశావహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. జిల్లాలో ఎచ్చెర్ల, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లో సిట్టింగ్‌లపై తీవ్ర వ్యతిరేకత నెలకొంది. అక్కడ మారుస్తారా? లేక వారినే కొనసాగిస్తారా? అనేది వేచి చూడాల్సి ఉంది. రాబోవు ఎన్నికలకు కోసం వైసిపి రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల అభ్యర్థులను మారుస్తూ వివిధ సందర్భాల్లో ఏడు జాబితాలను వెలువరించింది. ఆరో జాబితాలో జిల్లాలో ఇచ్ఛాపురం, టెక్కలి అసెంబ్లీ స్థానాలతో పాటు శ్రీకాకుళం పార్లమెంట్ స్థానానికి సమన్వయకర్తలను నియమించారు. వీరికే ఆ సీట్లను ఖరారు చేస్తారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో ఎచ్చెర్ల, ఆమదాలవలస, నరసన్నపేట పాతపట్నం నియోజకవర్గాల్లో సిటింగ్ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉంది. నాలుగు నియోజకవర్గాల్లో గత కొంత కాలంగా ఎమ్మెల్యేల తీరుపై కేడర్‌లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఆమదాలవలస నియోజకవర్గంలో శాసన స్పీకర్ తమ్మినేని సీతారాం పరిస్థితి బాగోలేదు. నియోజకవర్గంలో కొంత కాలంపై తమ్మినేని కుటుంబం వైఖరిపై అసమ్మతి నాయకులు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ప్రధానంగా వైసిపి నాయకులు సువ్వారి గాంధీ, కోట గోవిందరావు, చింతాడ రవికుమార్ తమ్మినేని సీతారాం అభ్యర్థిత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆమదాలవలసలో ఈ నెల 14న నిర్వహించిన నియోజకవర్గస్థాయి సమన్వయ కమిటీ

సమావేశానికి చింతాడ రవి చివరిలో హాజరు కాగా మిగిలిన ఇద్దరు నాయకులు సమావేశానికి గైర్హజరయ్యారు. నరసన్నపేటలో వైసిపి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సైతం తీవ్ర అసమ్మతిని ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గంలో ధర్మానకు ఎటువంటి ఇబ్బంది లేదని అంతా అనుకుంటున్న తరుణంలో అన్ని మండలాల నాయకులు ఇటీవల నరసన్నపేటలోని ఓ కళ్యాణ మండపంలో సమావేశమై కృష్ణదాస్ ఒంటెత్తుపోకడలు, కుటుంబం వ్యవహారశైలిపై తీవ్రంగా మండిపడ్డారు. ధర్మానకు టిక్కెట్ ఇవ్వొద్దని, కొత్త వారికి ఎవరికి టిక్కెట్ ఇచ్చినా గెలుపు కోసం ఐక్యంగా పనిచేస్తామని అసమ్మతి గ్రూపు నాయకులు ముక్తకంఠంతో చెప్తున్న పరిస్థితి నెలకొంది. కృష్ణదాస్‌కు టిక్కెట్ ఇస్తే మాత్రం తాము సహకరించమని తేల్చి చెప్తున్నారు. పార్టీ తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే తాము భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామంటూ అధిష్టానానికి అల్టిమేటం సైతం ఇచ్చారు.

ఆ రెండు నియోజకవర్గాల్లో తీవ్ర అసమ్మతి

ఎచ్చెర్లకు సంబంధించి ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌ను తీవ్ర అసమ్మతిని ఎదుర్కుంటున్నారు. ఎమ్మెల్యేను మార్చాలంటూ కేడర్ రోడెక్కిన పరిస్థితులు తలెత్తాయి. ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చకుంటే తమ దారి తాము చూసుకుంటామంటూ అసమ్మతి నాయకులు అల్టిమేటం సైతం ఇచ్చారు. అసమ్మతిని బుజ్జగించేందుకు చేసిన ప్రయత్నాలు పెద్దగా ఫలించలేదు. విజయనగరం జడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఇక్కడ నుంచి పోటీ చేస్తారని గతంలో ప్రచారం జరిగినా ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌కే అధిష్టానం సీటు కేటాయిస్తుందని ఎమ్మెల్యే వర్గం చెప్తున్నారు. అధిష్టానం అభ్యర్థి ఎవరనే విషయం ప్రకటించే వరకు వేచిచూసే ధోరణి ప్రదర్శిస్తున్నారు.

పాతపట్నం నియోజకవర్గంలోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యే రెడ్డి శాంతిపై అసమ్మతి ఇటీవల కాలంలో మరింత పతాక స్థాయికి చేరింది. కొత్తూరులో ఇటీవల రెడ్డి శాంతికి వ్యతిరేకంగా సమావేశం నిర్వహించారు. దీంతో పార్టీ జిల్లా కోశాధికారి లోతుగడ్డ తులసీవరప్రసాదరావును పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. పాతపట్నంలో ఈ నెల 14న ఎమ్మెల్యే రెడ్డి శాంతి నిర్వహించిన సమావేశాన్ని నియోజకవర్గంలోని స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు గైర్హజరయ్యారు. అభ్యర్థి ప్రకటన తర్వాత అసమ్మతి జ్వాలలు మరింత ఎగిసిపడనున్నాయి.

కొత్త సమన్వయకర్తలకు ఖరారయినట్టేనా?

రాబోవు ఎన్నికలకు కోసం వైసిపి రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల అభ్యర్థులను మారుస్తూ వివిధ సందర్భాల్లో ఏడు జాబితాలను వెలువరించింది. అందులో జనవరి 11న వెలువరించిన ఆరో జాబితాలో జిల్లాకు సంబంధించి ఇచ్ఛాపురం, టెక్కలి అసెంబ్లీ స్థానాలతో పాటు శ్రీకాకుళం ఎంపీ సీటుకు సమన్వయకర్తలను ప్రకటించింది. ఇచ్ఛాపురం స్థానానికి జడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, టెక్కలికి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం ఎంపీ స్థానానికి పేరాడ తిలక్‌ను సమన్వయకర్తలుగా నియమించింది. పార్టీ నియమించిన సమన్వయకర్తలంతా అభ్యర్థులు కారంటూ వైసిపి ఉత్తరాంధ్ర వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి జాబితా ప్రకటించిన తర్వాత కేడర్‌లో కొంత గందరగోళం నెలకొంది. కొత్త సమన్వయకర్తలకు సీటు ఖరారవుతుందా? లేదా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసెంబ్లీ స్థానాల వరకు మార్పు లేకపోయినా ఎంపీ స్థానానికి అభ్యర్థిని మార్చొచ్చనే ప్రచారం సాగుతోంది.

'కోడ్'కుయ్యక ముందే...

- జిల్లాలో పలుచోట్ల హడావుడిగా శంకుస్థాపనలు
- నేడు మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నికల నోటిఫికేషన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

లోక్‌సభతో పాటు రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం శనివారం నోటిఫికేషన్ వెలువరించేందుకు సిద్ధమయ్యింది. నోటిఫికేషన్ మధ్యాహ్నం మూడు గంటలకు విడుదల చేయనుందన్న వార్తలతో ప్రజాప్రతినిధులు, సమన్వయకర్తలు అప్రమత్తమయ్యారు. నోటిఫికేషన్ వెలువరించిన మరుక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. దీంతో మూడు గంటల లోపే అన్ని రకాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి పనికానిచ్చేయాలని చూస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకమునుపే పనులు ప్రారంభిస్తే పనులు కొనసాగింపు, నిధుల విడుదలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని భావించి శంకుస్థాపనలకు ఉరుకులు, పరుగులు పెడుతున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా శనివారం వీలైనన్ని చోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు కొబ్బరికాయ కొట్టేయాలని షెడ్యూల్ పెట్టుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలకు తీరిక లేని చోట కార్పొరేషన్ డైరెక్టర్లతో పని పూర్తి చేయిస్తున్నారు. ఇప్పటికే పది రోజులుగా వైసిపి, టిడిపి ఎమ్మెల్యేలు పోటాపోటీగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు శ్రీకాకుళం నగరంలో శనివారం ఒకేసారి 18 రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయాలని నిర్ణయించారు. రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు శనివారం కడప జిల్లా ఇడుపాయలకు వెళ్తుండటంతో ఆయన స్థానంలో పార్టీ నాయకులు శంకుస్థాపనలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, కాపు కార్పొరేషన్ మామిడి శ్రీకాంత్, శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్, డిపి దేవ్ శ్రీకాకుళం నగరంలోని వేర్వేరు చోట్ల ఆరు రకాల పనులు చొప్పున శంకుస్థాపన చేయనున్నారు. ఇన్నాళ్లు కాలక్షేపం చేసిన ప్రజాప్రతినిధులు ఒక్కసారిగా అభివృద్ధి పనులకు స్వీకారం చుట్టడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఆదరాబాదరగా పని చేయటం వెనుక ప్రజలపై ప్రేమతోనా లేక కాంట్రాక్టర్లకు పనులు అప్పగించేందుకా అన్న చర్చ నగరంలో సాగుతోంది.

ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి

- విధుల నిర్వహణలో పూర్తి అవగాహన ఉండాలి
- కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

సమీక్షిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్ధేశించిన పట్టికలో వివరాలు సకాలంలో అందజేయాలని కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ ఆదేశించారు. జెసి ఎం.నవీన్‌తో కలిసి నూతన కలెక్టరెట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ నోడల్ అధికారులు బృంద సభ్యులతో కంట్రోల్ రూమ్ నిర్వహణ, తదితర అంశాలపై శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల విధులకు సంబంధించి పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. విధుల నిర్వహణకు సంబంధించి ఏమేనా అనుమానలు ఉంటే అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత వచ్చిన పిర్యాదులు సత్వరం పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు.

వాటికి సంబంధించి నిర్ధేశిత పట్టికలో తయారు చేసి సిఇఒ, డిఇఒకి అందజేయాలన్నారు. సోషల్ మీడియా చేపట్టాల్సిన పనులు, సి విజిల్‌పై పూర్తి స్థాయిలో అవగాహనా కలిగి ఉండాలన్నారు. మీడియా కంట్రోల్ రూమ్ బృందం 24 గంటలూ 8 నియోజకవర్గాలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చి అంశాలను పరిశీలించి జిల్లా ఎన్నికల అధికారి, సంబంధిత రిటర్నింగ్ అధికారికి అందజేయాలన్నారు. కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్, ఈ మెయిల్ వివరాలు అందరికీ తెలియజేసేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశానికి జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్‌ఒ సిహెచ్ రంగయ్య, నోడల్ అధికారులు డ్వామా పీడీ చిట్టిరాజు, డిఆర్‌డిఎ పీడీ కిరణ్‌కుమార్, డిఎస్‌ఒ శాంతిశ్రీ, జిల్లా పరిషత్ సిఇఒ వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరులు, జిల్లా గృహనిర్మాణ అధికారి గణపతి, జిల్లా సమాచారం పౌర సంబంధాల అధికారి కె.చెన్నకేశవరావు పాల్గొన్నారు.

18 కేంద్రాల్లో గ్రూప్-1 పరీక్ష

- హాజరు కానున్న 6,404 మంది అభ్యర్థులు
- జెసి ఎం.నవీన్

మాట్లాడుతున్న జెసి నవీన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఈ నెల 17న ఎపిపిఎస్‌సి జరపతల పెట్టిన గ్రూప్-1 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని పరీక్షల నిర్వహణాధికారి, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో పరీక్షల నిర్వహణపై శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షల్లో ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమయపాలనతో పాటు నిర్దేశిత సూచనలు విధిగా పాటించాలన్నారు. పరీక్షలకు 6,404 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు వివరించారు.

జిల్లాలో పరీక్షల నిర్వహణకు 18 కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ఒక్కో కేంద్రానికి లైజన్ ఆఫీసర్ నియమించినట్టు తెలిపారు. ఉదయం 10 నుంచి 12 వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. రవాణా అందుబాటులో ఉండేవిధంగా కేంద్రాలను నిర్ణయించామని అన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా ఆర్‌టిసి బస్సులు నడపాలని ఆదేశించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ప్రత్యేకంగా బస్సులను నడపాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. సిటింగ్ ఏర్పాట్లను ముందుగానే చూసుకోవాలన్నారు. ప్రథమ చికిత్స కోసం వైద్య బృందాలను నియమించాలని డిఎంహెచ్‌ఒను ఆదేశించారు. పరీక్షా కేంద్రల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. ఎపిపిఎస్‌సి నుంచి సహాయ కార్యదర్శి సురేష్‌బాబు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్ అనుమతించమని చెప్పారు. పరీక్ష నిర్వహణకు తీసుకోవాల్సిన పలు అంశాలు వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు, జిల్లా అధికారులు ఎపిసి జయప్రకాష్, జిల్లా పరిషత్ సిఇఒ వెంకటరావు, డిఆర్‌డిఎ పీడీ కిరణ్‌కుమార్, డిపిఒ వెంకటేశ్వరులు, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, సూపరెంటెండెంట్ రామారావు, క్రాంతి, ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

టిక్కెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ

- స్పష్టం చేసిన చేసిన టిడిపి మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి
- కంటతడి పెట్టుకున్న వైనం
- ఎంపీ ఇంటి వద్ద కార్యకర్తల బైఠాయింపు

కంటతడి పెట్టుకున్న లక్ష్మీదేవి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

శ్రీకాకుళం నియోజకర్గానికి తనకు టిక్కెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గా బరిలో దిగుతానని, మాజీ ఎమ్మెల్యే, టిడిపి గుండ లక్ష్మీదేవి స్పష్టం చేశారు. అరసవల్లిలోని గుండ స్వగృహంలో శుక్రవారం సమావేశమైన కార్యకర్తలు ఉద్వేగానికి గురయ్యారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి కంటతడి పెట్టారు. ఏళ్ల తరబడి కొంతమంది రాజకీయ కుట్రలకు తమ కుటుంబం బలైపోతోందని మాజీ మంత్రి గుండ అప్పలసూర్య నారాయణ, లక్ష్మీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం కేంద్రంలో శరవేగంగా జరుగుతున్న పరిణామాల్లో గుండ వర్గీయులు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఏళ్ల తరబడి నిజాయితీగా రాజకీయం చేస్తూ ప్రజలకు సేవచేస్తున్న తమ కుటుంబంపై సొంత పార్టీలోనే కొందరు వెన్నుపోట్లు పొడుస్తున్నారని అన్నారు. ఇన్నాళ్లపాటు పార్టీ కోసం అన్ని భరించామని, ఇక భరించే శక్తి తమకి లేదని గుండ దంపతులు బోరున విలపించారు. 24 గంటల్లో పార్టీ అధిష్టానం శ్రీకాకుళం నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా తమను ప్రకటించకపోతే ఇండిపెండెంట్‌గా శ్రీకాకుళం అసెంబ్లీకి పార్లమెంటు బరిలో దిగుతామని గుండ దంపతులు ప్రకటించారు. గుండ దంపతులిద్దరూ బోరున విలపించడంతో పార్టీ శ్రేణులు తీవ్ర వేదనకు గురయ్యారు. దీంతో వారి అభిమానుల్లో ఆవేశం కట్టలు తెగినంత పనైంది. సమావేశంలో పాల్గొన్న గుండ దంపతులకు అండగా నిలుస్తూ నినాదాలు చేశారు. అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి నగరంలోని ఎంపీ రామ్మోహన్ నాయుడు ఇంటికి చేరుకుని బైఠాయించారు. కనీసం ఒక్క శాతమూ ఓటు బ్యాంకు లేని బిజెపికి శ్రీకాకుళం స్థానం నుంచి టిక్కెట్టు ఎలా ఇస్తారని నిలదీశారు. పార్టీ ప్రయోజనం కోసం గడచిన ఐదేళ్లుగా ఎన్నో అవమానాలను ఓర్చామని, ఇటువంటి సమయంలో టిక్కెట్టు ఇవ్వకుండా బిజెపి కేటాయిస్తామని చెప్పడం సరికాదని అన్నారు. ప్రత్యర్థికి ధీటుగా బలమైన అభ్యర్థిని కాదని, వేరొకరికి టిక్కెట్టు ఇస్తే నష్టపోతామని నిలదీశారు. కార్యకర్తల ఆవేదనను పార్టీ అర్థం చేసుకుంటుందని, గుండ కుటుంబానికి చంద్రబాబు అన్యాయం చేయబోరని ఎంపీ వారికి నచ్చజెప్పారు. అనంతరం ఆయన బయలుదేరి విజయవాడ వెళ్లిపోయారు.

మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

సిబ్బందికి క్రమశిక్షణ ముఖ్యం

ఎస్‌పి జి.ఆర్ రాధిక

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

పోలీస్‌శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి క్రమశిక్షణ ముఖ్యమని ఎస్‌పి జి.ఆర్.రాధిక సూచించారు. ఎచ్చెర్ల ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు మైదానంలో నిర్వహించిన పోలీస్ పరేడ్ కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించారు. ముందుగా పోలీసు సిబ్బంది ఎస్‌పికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ ఉద్యోగం అనేది ప్రజలకు సేవ చేయడంలో ముందు వరసలో ఉంటామని, ప్రతిఒక్కరూ మంచి యూనిఫారాని ధరించాలని అన్నారు. శారీరక, మానసిక బుధత్వం ఉన్నప్పుడే ఉత్సాహంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని పేర్కొన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించుటకు సిద్ధంగా ఉండాలని సిబ్బందికి పలు అంశాలపై సూచనలు చేశారు. అనంతరం పలువురు పోలీసు సిబ్బంది వారి వ్యక్తిగత, ఉద్యోగ సమస్యలను విన్నవించుకున్నారు. సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కారిస్తామని భరోసా కల్పించారు. ఇందులో భాగంగా పోలీస్ బ్యాడ్ పార్టీ సిబ్బందికి నూతన బ్యాండ్ యూనిఫాం కిట్లను అందజేశారు. కార్యక్రమంలో డిఎస్‌పిలు వై.శృతి, ఆర్.శ్రీనివాసరావు, ఎల్.శేషాద్రినాయుడు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కె.నర్సింగరావు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

వైద్యుల ఫిర్యాదుపై విచారణ

ప్రజాశక్తి- పొందూరు

పొందూరు సామాజిక ఆస్పత్రి సూపరెంటెండెంట్, జూనియర్ అసిస్టెంట్‌పై ఆస్పత్రి వైద్యులు చేసిన ఫిర్యాదుపై శుక్రవారం రాజాం ఏరియా ఆస్పత్రి సిఎస్ఎస్‌జిఎం డా.ఎన్.కళ్యాణ్‌బాబు, ఎఒ కె.చంద్రశేఖర్ విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో సూపరింటిండెంట్ రామదాసు, జూనియర్ అసిస్టెంట్ అనూష సమయపాలన పాటించకపోవడంతో పాటు హెచ్‌డిఎస్ నిధులతో అవసరమైన పరికరాలు కొనుగోలు చేయకుండా వారికి ఇష్టమైనవి కొనుగోలు చేసారని, దీంతో తాము ఇబ్బంది పడుతున్నామంటూ వైద్యాధికారులు సుజాత, ప్రియాంక, ప్రతిభలు వైద్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి ఇరువైపుల వారిని ప్రశ్నించడంతో పాటు, ఆస్పత్రి సిబ్బందిని ప్రశ్నించారు. అనంతరం ఇరువురు నుంచి లిఖితపూర్వకంగా స్టేట్‌మెంట్ తీసుకున్నారు. విచారణకు సంబంధించిన నివేదికను వైద్యశాఖ ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు వారు తెలిపారు.

సిహెచ్‌సిలో విచారణ చేపడుతున్న వైద్యశాఖ అధికారులు

IN THE HONOURABLE COURT OF THE 1st ADD JUNIOR CIVIL JUDGE (JFCM) AT SRIKAKULAM. OS. 570/2022

Between: **Mukalla Rama Rao** ---Plaintiff
And: **Andhavarapu Nagabhushanam** ---Defendants

To,
Andhavarapu Nagabhushanam, S/o late Balaji, Thuraichettu street, Palakonda Road, Srikakulam Town & District.

పై నెంబరు గల దావాలో మీరు ప్రతివాదిగా చేరి ఉన్నారు. సదరు OS. 570/2022 దావాలో మీకు ఎన్ని మార్లు కోర్టు వారు నోటిసులు పంపినను మీరు ఉద్దేశ్య పూర్వకముగా తీసుకోనందున సదరు కోర్టు వారు తే 28-02-2024దిన పబ్లికేషన్ ఆర్డర్ చేసి యుంటిరి. కావున సదరు దావాలో **తే 23-04-2024 దిన మీ హాజరు నిమిత్తము వాయిదా వేసి యున్నారు.** కావున ఆ రోజు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసికోవలెయును. లేని యడల మీ పరోక్షముగా తీర్పు చేప్పుబడును.

// కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం //

మూకళ్ళ సింహాద్రి నాయుడు
బోడ్డేపల్లి వెంకటప్పలనాయుడు
వాది తరుపు న్యాయవాదులు, శ్రీకాకుళం,
ఫోన్: 7013049781.

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE (1st ADM COURT) AT SRIKAKULAM. OS. 62/2021

Between:
Chinta Venkatareddy ---Plaintiff
And:
Jami Madhusudhanarao ---Defendant

To,
Jami Madhusudhanarao, S/o. Vasudevarao, aged about 37 years, Hindu, Business, residing At D.No.1-189, Pedda street, Tandemvalasa village, Srikakulam Rural Mandal, Srikakulam District.

పై నెంబరు దావాలో మీకు నోటీసులు సర్వీస్ గానందున పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తం **తేది 15-04-2024న** వాయిదా యున్నది గనుక సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని లేదా అడ్వకేటు ద్వారా గాని కోర్టుకు పై **తేదిన ఉదయం 10.30 గం॥లకు** హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ పరుచు కొనవలెను. లేనియెడల మీపరోక్షమున విచారించి తీర్మానించడమగునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం //

బి. గోవిందరాజు
న్యాయవాది, ఆమదాలవలస.

IN THE HONARABLE COURT VOF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM I.P. 5/2024

Between: -
Potnuru Vara Prasada Rao, S/o Krishna Murthy, aged about 43 years, Business, resident of Sai Arcade, LBS Colony, Srikakulam Town and District. ---Petitioner.
And: -
(01) Guntuku Satya Narayana, Father's name not known to the petitioner, aged about 65 years, Retired MRO, resident of Hanuman Enclave, Flat No.408, LBS Colony, Srikakulam Town and District, Mobile: 70137 52033.
(02) Pilla Sekhar, Father's name not known to the petitioner, aged about 45 years, Finance Business, resident of Padmavathi Nagar, Opposite to Sai Preetham Apartment, LBS Colony, Srikakulam Town and District, Mobile: 91337 23662.
(03) Gandupalli Naveen Kumar, Father's name not known to the petitioner, aged about 40 years, Police Constable, Sarubujjili Police Station, Srikakulam District, Mobile: 70135 53169.
(04) Mypala Bhaskara Reddy @ ANR, Father's name not known to the petitioner, aged about 70 years, Finance Business, resident of Sai Arcade, SF-1, LBS Colony, Srikakulam Town and District.
(05) Patnaikuni Sankara Rao, Father's name not known to the petitioner, aged about 50 years, resident of opposite to Gunapalem Sachivalayam, LBS Colony, Srikakulam Town and District, Mobile: 89195 84447.
(06) Batchu Srinivasulu Reddy, S/o Taviti Reddy, aged about 52 years, Advocate, LBS Colony, Srikakulam Town and District, Mobile: 94405 46808.
(07) Rokkam Raju, Father's name not known to the petitioner, aged about 55 years, Business, beside the house of Kattababu, LBS Colony, Srikakulam Town and District, Mobile: 90324 79345.
(08) Gurugubelli Kali Dasu, Father's name not known to the petitioner, aged about 69 years, Business, residing at Collector Bungalow Road, near Santhoshimatha Temple, Patha Srikakulam, Srikakulam Town and District, Mobile: 96763 45747.
(09) Baratam Srinivasa Rao, Father's name not known to the petitioner, aged about 40 years, Egg Business, near Mahila Mart, Rythu Bazar, Srikakulam Town and District, Mobile: 94416 20230.
(10) Baratam Tyaga Raju, Father's name not known to the petitioner, aged about 55 years, Kirana Shop, near Racha Banda, Mandala Veedhi, Srikakulam Town and District, Mobile: 93479 44996.
(11) Vysyaraju Kumara Raju, Father's name not known to the petitioner, aged about 56 years, Finance Business, near Santhoshimatha Temple, Collector Bungalow Road, Patha Srikakulam, Srikakulam Town and District, Mobile: 9866712330.
(12) Gadu Bala Krishna, Father's name not known to the petitioner, aged about 45 years, Employee in Sri Venkateswara Engineering College, Etcherla Village and Mandal, Srikakulam District, Mobile: 99590 07237.
(13) Podugu Srinivasa Rao, S/o late Krishna Murthy, aged about 52 years, resident of Makivalasa Village, Parlam Post, Jalumuru Mandal, Srikakulam District, Mobile: 8499004599.
(14) Baratam Santhosh Kumar, Father's name not known to the petitioner, aged about 36 years, Visakha Dairy Milk, beside ZPP, Srikakulam Town and District, Mobile: 97014 59622.
(15) Surapu Apparao Naidu, S/o Satya Narayana, aged about 69 years, resident of Santha Lakshmipuram Village, Polaki Mandal, Srikakulam District, Mobile: 9441155785.
(16) Karri Bhaskara Reddy, Father's name not known to the petitioner, aged about 65 years, Finance Business, resident of Sai Arcade, Ground Floor, Opposite to Sachivalayam, LBS Colony, Srikakulam Town and District.
(17) Katta Ramanamma, Husband's name not known to the petitioner, aged about 55 years, Business, residing near Sachivalayam, Gunapalem, Srikakulam Town and District, Mobile: 79013 25505.
(18) Bonthu Srinivasa Reddy, Father's name not known to the petitioner, aged about 47 years, Finance Business, resident of Abdul Kalam Nagar, LBS Colony, Srikakulam Town and District, Mobile: 94411 60829.
(19) Pukkalla Apparao, Father's name not known to the petitioner, aged about 65 years, Business, Opposite to Sachivalayam, LBS Colony, Srikakulam Town and District, Mobile: 99544 71422.
(20) Gadu Bindu Madhavi, W/o Bala Krishna, aged about 40 years, Teacher, KBGV School, Ponnada Village, Etcherla Mandal, Srikakulam District.
---Respondents.

Please take notice that the insolvency petition filed by the above named portioner is posted to hearing on dated **28- 03-2024 at 10 AM** on before the honorable Principal Senior Civil Judge Court at Srikakulam, and you may be appear either in person or through advocate duly instructed by you on the above date and time to the above court. If you fail to appear, the matter will be decided exparte in your absence.

// By Court Order//

PALLI RAMA RAO,
ADVOCATE,
SRIKAKULAM, CELL NO: 9553222221.

'ఉపాధి' కూలీలతో మాట్లాడుతున్న సింహాచలం

పెండింగ్ బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఉపాధి హామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న కూలిని వెంటనే చెల్లించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహాచలం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గార మండలంలోని జొన్నలపాడు, సిమ్మపేట కూలీల పనిప్రదేశంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ఐదారు వారాల నుంచి కూలి చెల్లించకపోవడం సరైనది కాదని అన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలకు వారాలు తరబడి కూలి చెల్లించకపోతే వాళు ఎలా జీవిస్తారని ప్రభుత్వానికి ప్రశ్నించారు. ఎండలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని, పనిప్రదేశాల్లో మౌలిక సదుపాయాలైన తాగునీరు, మెడికల్ కిట్లు కల్పించాలన్నారు. 200 రోజులు పనిదినాలు కల్పించి రూ.600 కూలి చెల్లించాలన్నారు. ఉపాధి హామీ చట్టం రక్షణకు కూలీలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంగరాపు ఈశ్వరమ్మ, సీర మణిమాల, రుప్ప లలిత, రుప్ప సుశీల, నారాయణమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

కమిషనర్, ఎఇపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

ఆమదాలవలస : మున్సిపల్ కార్యాలయ కమిషనర్ జి.రవి, ఎఇ కె.అప్పలనాయుడు ఆధ్వర్యంలో పురపాలక సంఘం పరిధిలో పనిచేస్తున్న పట్టణ వాలంటీర్లకు వైసిపి నాయకుల సమక్షంలో తాయలాలు పంపిణీ చేయడం ఎంతవరకు సమంజసమని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోర గోవిందరావులు ప్రశ్నించారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ గురువారం ఉదయం పురపాలక సంఘ కార్యాలయంలో వాలంటీర్ల సెల్‌ఫోన్‌లను తీసుకుని ఒక్కొక్కరిని గది లోపలికి విడిచిపెట్టి వాలంటీర్‌కు రూ.5 వేలు చొప్పున కవర్లో పెట్టి పంపిణీ చేశారని అన్నారు. స్పీకర్ తమ్మినేని సీతారాం ఆదేశాలతో అధికారులు ఇటువంటి చర్యలు చేపట్టడం తగదన్నారు. కమిషనర్, ఎఇ సమక్షంలో వాలంటీర్లకు డబ్బులు పంపిణీ చేసినట్టుగా తమ వద్ద వీడియోలు, ఆడియోలు ఉన్నాయని, వాటిని సమర్పించి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడు నాగళ్ల మురళీ పాల్గొన్నారు.

మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి

ఎచ్చెర్ల: మండలం నారాయణపురం నుంచి అక్రమంగా మట్టి, గ్రావెల్స్ తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిటి సనపల బాలకృష్ణకు చిలకపాలెం, నారాయణపురం గ్రామాల రైతుల తరఫున ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘ నాయకులు కోరారు. కొంతమంది అక్రమంగా మట్టిని తవ్వి ట్రాక్టర్లు, లారీల ద్వారా తరలిస్తున్నారని, దానివలన రైతులు పంట పొలాలు నాశనమవుతున్నాయన్నారు. వెంటనే జోక్యం చేసుకొని అక్రమ తవ్వకాలను నిలిపివేసి మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిహెచ్ అప్పలనాయుడు, సిహెచ్ గాంధీ, జె.సీతారాములు. కె. అప్పన్న, ఎల్.పాపారావు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి- పలాస

వైసిపి ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందాయని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. మండలం బొడ్డపాడులో ఎస్‌టి కమ్యూనిటీ భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ సెంటర్లు నిర్మాణంతో పాటు ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగులకు కిడ్నీ పరిశోధన కేంద్రం, 200 పడకల ఆస్పత్రి నిర్మాణం చేశామన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో రూ.700 కోట్లుతో మంచినీటి పథకాన్ని ప్రారంభించి ప్రజలకు తాగునీరు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తామడ మధన్, ఎంపిటిసి మద్దిల పాపారావు, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి, మాజీ సర్పంచ్ బొడ్డు సుధాకర్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పాతపట్నం: మండలంలో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మాణం చేపట్టిన పాతపట్నం-1లో నూతన గ్రామ సచివాలయం, మండల పరిధిలో కొరసవాడలో నిర్మాణం చేపట్టిన రైతుబంధు కేంద్రం, సచివాలయ భవనాలను శుక్రవారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రారంభించారు. కార్యక్రమంలో కొరసవాడ సర్పంచ్ జక్కర ఉమామహేశ్వరి, కొండాల అర్జునరావు, ఎంపిపి దొర సావిత్రమ్మ, వైస్ ఎంపిపి ప్రదీప్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్: సిఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. మండలం బంటుపల్లిలో ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులు రూ.25లక్షలతో సచివాలయం నూతన భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జెడ్‌పిటిసి టొంపల సీతారాం, జెసిఎస్ ఇన్‌ఛార్జి చిల్ల వెంకటరెడ్డి, ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు మహంతి చిన్న రామునాయుడు, నాయకులు పాశపు ముకుంధరావు, నారాయణరావు పాల్గొన్నారు.

కవిటి: సచివాలయాలతో ప్రజలకు మెరుగైన సేవలు లభిస్తాయని జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మండలం నెలవంకలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్లను మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్‌తో కలిసి ప్రారంభించారు. అంతకుముందు బొరివంకలో సచివాలయం, నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్, బెంతు ఒరియాల సామాజిక భవనాలను నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎఎబి చైర్మన్ దువ్వు కృష్ణారెడ్డి, సర్పంచ్ గౌతమి రెడ్డి, ఎఎంసి చైర్మన్ బాబురావు, వైస్ చైర్మన్ వై.నీలయ్య, కో-ఆప్షన్ మెంబర్ పాండవ చంద్రశేఖర్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలాస : శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అప్పలరాజు

ఎపిఒ తీరుపై సభ్యుల అసంతృప్తి

ప్రజాశక్తి- కవిటి

ఎపిఒ కడియం భాస్కరరావు తీరుపై మండలంలోని ప్రజా ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కడియాల పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో

ఎపిఒను నిలదీస్తున్న ప్రజా ప్రతినిధులు

ఎంపిటిసిలు పూడి నీలాచలం, సనపల కృష్ణారావు, సర్పంచ్ ప్రతినిధి రవి ప్రధాన్ తమతమ పరిధిలో ఉపాధి హామీ పథకం అమలు జరుగుతున్న తీరు, లోటుపాట్లపై ప్రశ్నించారు. దానిపై సరైన వివరణ ఇవ్వని ఎపిఒ సభ్యులు అడిగిన ప్రశ్నలకు పరిష్కారం తన చేతుల్లోనే కాదు మండల పరిషత్ సమావేశ తీర్మానం కూడా పనిచేయదనే రీతిలో సమాధానం ఇచ్చారు. దీనిపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసి మండల పరిషత్ తీర్మానానికి విలువలేదని ఎపిఒ చెప్పడం సరికాదని, ఆ మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో ఎంపిడిఒ శ్రీనివాస రెడ్డి కల్పించుకుని సభ్యులు కోరిన విధంగా తీర్మానం చేస్తామని చెప్పడంతో సభ్యులు శాంతించారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్క తెల్లకార్డుదారునికి జాబ్ కార్డు అందివ్వాలని, మండలంలో సక్రమంగా విధులు నిర్వహించని క్షేత్ర సహాయకులను తొలగించి కొత్తవారిని నియమించేలా తీర్మానం చేయాలని కోరారు.

అలాగే ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్ మాట్లాడుతూ బిజి పుట్టుగా సచివాలయం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి నిర్మించడం జరిగిందని, దానికి సంబంధించిన సమస్య రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యా శాఖ మూడు కలిసి సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో కో- ఆప్షన్ మెంబర్ పాండవ చంద్రశేఖర్ ఎంపిడిఒ శ్రీనివాస రెడ్డి, తహశీల్దార్ లక్ష్మి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, వైస్ ఎంపిపి కర్రి గోపయ్య, పిఎసిఎస్ అధ్యక్షుడు దేవరాజు సాహు, ఎఎంసి వైస్ చైర్మన్ వై.నీలయ్య, మాజీ వైస్ చైర్మన్ రజనీ కుమార్ దొలై, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

దీక్షనుద్దేశించి మాట్లాడుతున్న చొక్కరరావు

ఆదివాసీలు బుద్ధి చెప్పేందుకు సిద్ధం

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

అగ్ర వర్ణాలను గిరిజన జాబితాలో చేర్చే ప్రయత్నం ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని అదివాసీల జిల్లా అధ్యక్షులు సవర చొక్కరరావు తెలిపారు. శుక్రవారం ఒక్కరోజు నిరసనదీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఒడ్డి ఒరియా బిసి ఎ వారిని బెంతు ఒరియా ఎస్‌టిగా గుర్తించాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఐదేళ్లలో ఆదివాసీ అభివృద్ధి శూన్యమని, గిరిజన నిధులు పక్కదారి పట్టించడం అన్యాయమన్నారు. ఆదివాసీలు వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వై రాజు, కార్యదర్శి నాగరాజు, ఆదివాసీ సేన ప్రధాన కార్యదర్శి వరహాల కృష్ణారావు, జిల్లా కన్వీనర్ షణ్ముకరావు, జిల్లా ఉపాధ్యక్షులు జన్ని కాంతారావు, నందిగాం, పాతపట్నం మండలాల అధ్యక్షులు ఎం. జగ్గారావు, జన్ని సంజీవరావు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి- పోలాకి

స్టేట్ బ్యాంక్ శాఖ, నాబార్డ్ సౌజన్యంతో ఎస్ కె కళా జాతర బృందంచే సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలాకి, పిరువాడలో శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. పిఎంఎస్‌బివై, పిఎం జెబివై, ఎపివై బీమా పథకాలు, వాటి ఉపయోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌బిఐ మేనేజర్ ఎల్.సంధ్యారాణి, బ్యాంక్ కరస్పాండెంట్ వై.రాము, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ బదిలీలు రద్దు చేయాలి

ప్రజాశక్తి- టెక్కలి

విద్యాసంవత్సరం ముగింపు దశలో విద్యాశాఖాధికారులు చేస్తున్న అక్రమ బదిలీలను రద్దు చేయాలని కోరుతూ టెక్కలి మండల యుటిఎఫ్ శాఖ డిమాండ్ చేస్తూ మండల రిసోర్స్ కార్యాలయం ముందు శుక్రవారం ఆందోళన చేస్తున్నారు. విద్యాసంవత్సరం ఆరంభంలో నిర్వహించాల్సిన బదిలీలను ఇప్పుడు జరపడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో టెక్కలి

ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు

మండల శాఖ అధ్యక్షులు పి.గణపతిరావు, కార్యదర్శి తమ్మినేని వైకుంఠరావు, గౌరవాధ్యక్షులు మారం కుమారస్వామి, దవళ లక్ష్మీనారాయణ, రోణంకి విజయ్‌కుమార్, ఎల్.నరేష్, ఈశ్వరరావు పాల్గొన్నారు.

యువకుడు మృతి

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

శంకరరావు (ఫైల్)

మండలంలోని పొన్నాడ పంచాయతీ పాత పొన్నాడలో విద్యుదాఘాతంతో గంగు శంకరరావు (29) మృతి చెందాడు. ఇటుకబట్టి వద్ద మోటర్ పాడవ్వడంతో మరమ్మతులు చేస్తుండగా షాక్‌తో ఒక్కసారిగా అపస్మాకస్థితికి చేరుకున్నాడు. స్థానికులు ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందాడు. మృతుడు ప్రయివేట్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ, స్థానిక స్మార్ట్ కేం పరిశ్రమలో వర్కర్‌గా పనిచేస్తున్నాడు. ఈయనకు డింగిపేట గ్రామానికి చెందిన పల్లవితో ఏడాది క్రితం వివాహమైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా సర్వజనాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హామీలన్నీ అమలు చేశాం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

సిఎం జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన చేయూత నాలుగో విడత చెక్కును శుక్రవారం అందజేశారు. ముందుగా సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎపిఎం లలిత, ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్‌కుమార్, జెడ్‌పిటిసి గూడ ఎండయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు బాలరాజు, వైసిపి మండల కన్వీనర్ పల్లి యోగి, రెడ్డిక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కరణం శశిభూషణరావు పాల్గొన్నారు.

పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న అప్పలనాయుడు

డిఆర్‌ఒను కలిసిన గ్రేడ్-2 విఆర్‌ఒలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో జిఒ నంబరు 13 ప్రాప్తికి 43 మందికి ఇటీవల గ్రేడ్-2 విఆర్‌ఒలుగా ఉద్యోగోన్నతి కల్పించారు. ఈ మేరకు వారు డిఆర్‌ఒ గణపతిరావు ఛాంబర్‌లో శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో విఆర్‌ఒ గ్రేడ్-2 సంఘం రాష్ట్ర కార్యదర్శి అప్పలనాయుడు, కె.శాంతారావు, ఎస్.భాస్కరరావు, ఎ.అబ్బుడు, జి.రమేష్, బి.అప్పారావు, ఎస్.జయరాజు, రమణయ్య, బంటు రాంబాబు, సావిత్రి, దాసు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డిఇఒ వెంకటేశ్వరరావు

డిఇఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై పదో తరగతి పరీక్షలకు సంబంధించి పలు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో ఎంఇఒ ధనుంజయ మజ్జి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సనపల రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నామినేషన్ దాఖలు చేస్తున్న విజయలక్ష్మిభాయ్

బార్ ఎన్నికలకు నామినేషన్లు

ప్రజాశక్తి- ఆమదాలవలస

స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్లు శుక్రవారం ప్రారంభించారు. గత రెండుసార్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన కణితి విజయలక్ష్మి భాయ్ శుక్రవారం మూడోసారీ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేశారు. న్యాయవాది పైడి వరహాల నరసింహం విజయలక్ష్మిభాయ్‌ను ప్రతిపాదించారు. అలాగే సీనియర్ న్యాయవాది సాదు ధనంజయ రావు బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. శుక్రవారం ఆమె ఒక్కరే నామినేషన్ వేశారు. నామినేషన్ వేయడానికి ఆఖరి రోజు శనివారం మాత్రమేనని ఎన్నికల అధికారి తెలిపారు.

డాన్స్ చేస్తున్న విద్యార్థినులు

ఘనంగా ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి- టెక్కలి

విద్యార్థులు లక్ష్యాలను ఏర్పరచుకోవాలని రవీంద్రభారతి పాఠశాల డీన్ నాగరాజు అన్నారు. పాఠశాల ఆవరణలో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థలో చదువుకున్న విద్యార్థులకు గమనం నేర్పించాల్సిన అవసరం లేదన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా భాస్కరరావు

శ్రీకాకుళం అర్బన్ : ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్‌మెంట్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నగరానికి చెందిన ఆడిటర్ తమ్మన భాస్కరరావు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆర్యవైశ్య సంఘంలో రాష్ట్రస్థాయి నాయకునిగా కొనసాగుతున్న ఆయనను నియమించారు. ఈ మేరకు సిఎం జగన్, రెవెన్యూ మంత్రి ప్రసాదరావు, స్పీకర్ సీతారాం, డెప్యూటీ స్పీకర్ కోలగట్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకంపై ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ఎస్ గుప్తా, నగర అధ్యక్షులు బలబద్రుని సత్య, జిల్లా అవొపా అధ్యక్షులు పేర్ల సురేష్, వాసవి క్లబ్ అధ్యక్షులు వివిఎస్‌ఎల్ నరసింహం, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండవిల్లి మల్లికార్జునరావు హర్షం వ్యక్తం చేశారు.

సకాలంలో రుణాలు చెల్లించాలి

పోలాకి: సొసైటీ అభివృద్ధిలో నడవాలంటే రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకరించాలని డిసిసిబి చైర్మన్, సొసైటీ అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు అన్నారు. శుక్రవారం వెదుళ్లవలసలో సొసైటీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31లోగా రుణాలు రెన్యువల్ చేసుకోవాలని లేనిచో వడ్డీ రేట్లు 13 శాతానికి పెరుగుతుందన్నారు. అలాగే డిసిసిబి ద్వారా బంగారంపై తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని, చిరు వ్యాపారులకు, వ్యవసాయ యాంత్రీకరణకు రుణాలు అందిస్తామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఇఒ బంటుపల్లి రాంబాబు, వైస్ ఎంపిపి కోట అప్పారావు, ఎంపిటిసి ప్రతినిధులు తూలుగు అశోక్ కుమార్, భావన వైకుంఠరావు, సర్పంచ్ ప్రతినిధులు యారబాటి వెంకట రమణ, దంత వెంకట రమణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిసిసిబి చైర్మన్ రాజేశ్వరరావు

సిసి రోడ్డు ప్రారంభం

కొత్తూరు: మండల పరిషత్ నిధులు రూ.35 లక్షలతో సిరుసువాడ నుంచి కొత్త కొత్తూరు వరకు రహదారికి మరమ్మతులు చేపట్టారు. అలాగే కొత్త కొత్తూరు నుంచి నివగాం మెయిన్ రోడ్ వరకు సిమెంట్ రహదారిని వేశారు. ఈ రహదారిని వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవర ప్రసాదరావు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో లోతుగెడ్డ తాతబాబు, రేగేటి కన్నయ్య స్వామి, చల్ల ధర్మారావు, సర్పంచ్‌లు కొయిలాపు శ్రీనివాసరావు, సవర ఫాల్గుణరావు, వలురౌతు పోలినాయుడు, రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న తులసీ వరప్రసాదరావు

ఎమ్మెల్యే ఆర్థికసాయం

లావేరు : మండలం వెంకటాపురంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ శుక్రవారం రూ.20 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు గ్రామ పెద్దలు, యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెసిఎస్ ఇన్‌ఛార్జి మీసాల శ్రీనువాసరావు, సర్పంచ్ బొంతు ఎల్లం నాయుడు, బూరాడ చిన్నారావు ఉన్నారు.

ఆర్‌ఒ ప్లాంట్ ప్రారంభం

ఇచ్ఛాపురం: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డితో సంక్షేమ పథకాలు అమలు సాధ్యపడుతుందని జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని బూర్జపాడు పంచాయతీ పెద్దలక్ష్మీపురంలో రూ.5 లలతో నిర్మించిన ఆర్‌ఒ ప్లాంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. అనంతరం రూ.5 లక్షలు జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, లబ్ధిదారులకు అందుతున్న సంక్షమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేస్వరరెడ్డి, ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి ఉప్పడ నారాయణమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్.బాబూరావు, దున్న గురుమూర్తి, నియోజకవర్గ జెసిఎస్ కన్వీనర్ ఆర్.చిట్టిబాబు, సర్పంచ్ ప్రతినిది బుడ్డ కళ్యాణ్, కారంగి మోహనరావు, ఉప్పడ రాజారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజయ

పొందూరు : పోస్టర్లు పంపిణీ చేస్తున్న రవికుమార్

సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి- పొందూరు

వైసిపి ప్రభుత్వ పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. మండలం రాపాకలో మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహనరావు ఆధ్వర్యంలో శుక్రవారం శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చెప్పే ప్రతి మాట అబద్ధం అన్నారు. తోడబుట్టిన వాళ్లనే తరిమేసిన ఆయనకు రాష్ట్ర ప్రజలు ఒక లెక్కా అన్నారు. వివేకానందను హత్య చేసి ఐదేళ్లు అవుతుందని, ఆయనను చంపినవాళ్లను, చంపించిన వాళ్లను సిఎం జగన్ కాపాడుతున్నారంటూ తోడబుట్టిన వాళ్లే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నా కనీసం దానిపై స్పందించడం లేదన్నారు. అనంతరం రానున్న ఎన్నికల్లో టిడిపి-జనసేన-బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటికీ తిరుగుతూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం సమన్వయకర్త పేడాడ రామ్మోహనరావు, టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగనాయకులు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కూన వెంకట సత్యనారాయణ, యలకల రమణ, బలగ శంకర భాస్కరరావు, బాడాన శేషగిరి, కండాపు శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

కవిటి: టిడిపితోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, ఇచ్ఛాపురం నుంచి ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను ఆదరించాలని ఎమ్మెల్యే సతీమణి నీలోత్పల కోరారు. మాణిక్యపురంలో బాబూ ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ. సూపర్ సిక్స్ పథకాలపై శుక్రవారం ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఆరు పథకాలపై వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవికా జన్నా, గోవింద్ బెహరా, దుర్యోధన బెహరా, మురళీ బిసాయి, రెయ్యి భాగ్యం, బార్ల చినబాబు, ప్రగడ కల్యాణి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విశ్వప్రసాదరావు

బూర్జ: ప్రజా సంక్షేమం కోసం అందరం ఐక్యంతో పని చేద్దామని మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాదరావు, టిడిపి సీనియర్ నాయకుడు మొదలవలస రమేష్ అన్నారు. ఎపిపేట, కాళపర్తి, లాభం, వైకుంఠపురం పంచాయితీల్లో టిడిపి సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొరికాన వెంకట శివ సాయి, సీతా రామరాజు, మండల టిడిపి అధ్యక్షుడు వావిలపల్లి రాంజీ, నాయకులు హనుమంతు గోపి, కడగల కృష్ణ, అప్పల కృష్ణారావు, బగాది శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

నమూనా చెక్కును అందజేస్తున్న స్పీకర్ సీతారాం

ఆమదాలవలస : వైసిపితోనే మహిళల ఆర్థికాభివృద్ధి కృషి చేస్తుందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పట్టణంలోని మార్కెట్ కమిటీ యార్డులో నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలోని చేయూత లబ్ధిదారులతో కలిసి సమావేశాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేయూత పథకం ద్వారా రూ.18,750 లబ్ధిని నేరుగా మహిళా ఖాతాలకు జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. అమ్మఒడి, ఆసరా, చేయూత, కాపు నేస్తం, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. ముందుగా పట్టణంలోని గేటులో ఉన్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పథకం కింద రూ.97 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అలాగే మండలంలోని రూ.90 లక్షలతో పీరుసాహెబ్ పేట, ముద్దాడపేట వద్ద నాగావళి నది రివర్ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బొడ్డేపల్లి రమేష్‌కుమార్, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, తమ్మినేని శ్రీరామ్మూర్తి, బెండి గోవిందరావు, ఎంఇఒ జి.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

'ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్' ఆవిష్కరణ

శ్రీకాకుళం అర్బన్ : టూ వీలర్స్‌లో యువతను ఆకట్టుకునేందుకు హీరో మోటో కార్ప్ ఎక్స్‌ట్రీమ్ 125ఆర్ పేరిట సరికొత్త డిజైన్ స్టైలిష్‌గా రూపుదిద్దుకున్న వాహనాన్ని మార్కెట్ లో విడుదల చేశారు. నగరంలోని వరం ఆటో సెంటర్‌లో హీరో ఎక్ట్రీమ్ 125ఆర్ పరిచయ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రముఖ యూట్యూబర్ అరవింద్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఎక్ట్రీమ్ 125ఆర్ బైక్‌ను ఆవిష్కరించారు. అనంతరం తొలి ముగ్గురు కొనుగోలుదారులకు బైక్ తాళాలను అందజేశారు. యువత హుందాతనాన్ని మరింత పెంచేవిధంగా ఎక్ట్రీమ్ 125 ఆర్ బైక్‌ను తయారు చేశారని, ఇది శుభ పరిణామమని అన్నారు. వరం ఆటో సెంటర్ అధినేత అంధవరపు ప్రసాదరావు మాట్లాడుతూ ఫ్యుయెల్ ట్యాంక్ డిజైన్ అగ్రెసివ్‌గా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో వరం ఆటో సెంటర్ జనరల్ మేనేజర్ ఎం.వెంకటరావు, మెకానిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహనరావు, డిఎస్ఎం గుణాకర్, వర్క్స్ మేనేజర్ రాజశేఖర్, సత్యం పాల్గొన్నారు.

బైక్ నమూనా తాళాన్ని అందజేస్తున్న అరవింద్ సింగ్

టిడిపికి కృష్ణారావు రాజీనామా

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

టిడిపి రాష్ట్ర బిసి సాధికారత సభ్యుడు, పూండి ప్రాంతానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ దున్న కృష్ణారావు టిడిపి ప్రాథమిక సభ్యత్వానికి, ఆ పార్టీకి రాజీనామా చేశారు. టిడిపిలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఆయన గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. స్థానిక టిడిపి నాయకత్వం నిరంకుశంగా వ్యవహరించడం వలనే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన అభిమానులు, శ్రేయోభిలాషులతో మాట్లాడి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడించారు.

నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మండలం నర్సాపురం గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా బొల్ల మోహన్, గోవిందపురం ఫీల్డ్ అసిస్టెంట్‌గా నీలాపు సంతోషి కుమారికు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నర్సాపురం సర్పంచ్ దుక్కభూషణ్ రెడ్డి, గోవిందపురం సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి, సచివాలయ కన్వీనర్ తంబాల ఈశ్వర్ రెడ్డి, నందిగాం మాజీ ఎంపిపి, దేవుపురం సర్పంచ్, ఎంపిటిసి యర్ర విశ్వశాంతి, చక్రవర్తి, సర్పంచ్‌లు పోలాకి మోహన్, అట్టాడ శ్రీనివాస్, ఎంపిటిసి పూడి ఆశ పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్

వినియోగదారుల హక్కులపై అవగాహన

ఆమదాలవలస : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్

ప్రజాశక్తి- ఆమదాలవలస

వినియోగదారుల హక్కులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ఎస్ఎన్ స్వామి తెలిపారు. శుక్రవారం డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని వాణిజ్య విభాగ శాస్త్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వినియోగదారుల వ్యవహారాల పట్ల విద్యార్థులు విద్యార్థి దశనుంచే అవగాహన పెంపొందించుకొని అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉషాపద్మిని, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి అష్టలక్ష్మి, అధ్యాపకులు రాజశేఖర్, ప్రసాదరావు, జగన్నాధరావు, బాలరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్కలి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ బేపల సతీష్‌కుమార్, అధ్యాపకులు ఎ.రామారావు, బి.హేమరాజు, ఎల్.లోకేశ్వరరావు, సింహచలం, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : వినియోగదారుల హక్కులపై విద్యార్థుల్లో అవగాహన అవసరమని, వినియోగదారుల హక్కులను కాపాడుకునేందుకు అనేక చట్టాలు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్య చంద్రరావు అన్నారు. కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యాన అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలకు వినియోగదారుల చట్టాలపై అవగాహన పెంచాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వాణిజ్యశాఖ హెచ్‌డిఒ డి.కృష్ణారావు, వైస్ ప్రిన్సిపాల్ పైడి శంకరనారాయణ, అకాడమిక్ కో-ఆర్డినేటర్ సిహెచ్.కృష్ణారావు, కామర్స్ అధ్యాపకులు లలితాబాయ్, సంతోషి పట్నాయక్, పావని, ఐక్యూ ఎసి కో-ఆర్డినేటర్ పద్మావతి, అర్థశాస్త్ర అధ్యాపకులు ప్రభాకరరావు పాల్గొన్నారు.

బాధితులకు జనసేన అండ

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేస్తున్న నాగబాబు

ఇచ్ఛాపురం: నియోజకవర్గంలో జనసేన క్రియాశీలక సభ్యత్వం తీసుకుని ప్రమాదవశాత్తు మృతి చెందిన రెండు కుటుంబాలకు జనసేన అండగా నిలిచింది. మున్సిపాలిటీకి చెందిన కత్తుల శంకర్ ప్రమాదవశాత్తూ బైక్ ప్రమాదంలో మరణించడంతో ఆయన భార్య కత్తుల ధనలక్ష్మికి రూ.5 లక్షల చెక్కును, సోంపేట మండలం ఇసుకలపాలెంకు చెందిన మత్స్యకారుడు గంట జనార్దన్ సముద్రవేటకు వెళ్తూ బోటు ప్రమాదంలో మరణించడంతో భార్య గంట నూకమ్మకు రూ.5 లక్షల చెక్కును మంగళగిరి జనసేన కార్యాలయంలో పార్టీ పిఎసి సభ్యులు కొణిదెల నాగబాబు ఇచ్ఛాపురం ఇన్‌ఛార్జి దాసరి రాజు సమక్షంలో అందించారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దుగాన దివాకర్, రోకళ్ళ భాస్కర్, కొర్లాం జనసేన యువ నాయకుడు చందు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

ముగిసిన సేవా శిబిరం

ప్రజాశక్తి- టెక్కలి

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెండవ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మండలంలోని రావివలసలో నిర్వహించిన జాతీయ సేవా శిబిరం శుక్రవారంతో ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబూరు గోవిందమ్మ మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవా దృక్పదం అవసరమన్నారు. పిఒ వి.లూక్‌పాల్ సేవా శిబిరం లక్ష్యాలను వివరించారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మన్నెల కిషోర్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బేపల సతీష్‌కుమార్, విశ్రాంత ప్రిన్సిపాల్ మోదుగువలస దుర్యోధనరావు, పి.మల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు టి.ధర్మారావు, ఎన్.సింహచలం, జయలక్ష్మి, అప్పలస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష పేదలకు వరం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరమని బొడ్డపాడు, కొందవూరు సర్పంచ్‌లు తమ్మినేని ఢిల్లీరావు, కొల్లి భాస్కరరావు అన్నారు. శుక్రవారం పెద్ద బొడ్డపాడు సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచితంగా బిపి, సుగర్, ఇసిజి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి పెద్ద ఆస్పత్రులకు పంపిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పిహెచ్‌పి వైద్యాధికారి కనిష్క, తేజేశ్వని, కౌశిక్ చౌదరి, పల్లవి, వైద్య సిబ్బంది చక్రధర్, రూప లక్ష్మి, సచివాలయ కార్యదర్శి ఈశ్వరరావు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ఇచ్ఛాపురం: పట్టణంలో బస్టాండ్ జంక్షన్ వద్ద భగవతి శ్రీ స్వేచ్ఛవతి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ రమేష్, రవాణాశాఖ అధికారి దుర్గాప్రసాద్ హాజరై ప్రారంభించి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెయ్యి మందికి మజ్జిగ పంపిణీ చేపట్టారు.

పరామర్శిస్తున్న మంత్రి అప్పలరాజు

మృతుని కుటుంబానికి పరామర్శ

పలాస : పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు శ్రీనివాసనగర్‌లో ఇటీవల మామిడి లక్ష్మణరావు మృతి చెందారు. ఈ మేరకు మృతుడి కుటుంబ సభ్యులను పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శుక్రవారం పరామర్శించారు. మృతుడి తల్లి పార్వతమ్మకు, సోదరుడు చిరంజీవికి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, సిహెచ్‌సి చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, జిల్లా షీప్ అండ్ గోట్ చైర్మన్ రాపాక చిన్నారావు యాదవ్, కౌన్సలర్ సనపల సింహాచలం, బల్ల శ్రీను, మార్పు యుగంధర్ పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే విజయం సాధ్యం

ప్రజాశక్తి- బూర్జ

విద్యార్థులు క్రమశిక్షణతోనే విజయం సొంతం అవుతుందని సత్యసాయి సేవా సంస్థలు జోనల్ కన్వీనర్ ఎం.జనార్ధనరావు అన్నారు. మండలంలోని తోటవాడ హైస్కూల్‌లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కర్తవ్యం, క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని అన్నారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దీపక్ కుమార్ మాట్లాడుతూ సత్యసాయి సంస్థల ద్వారా విద్యార్థుల్లో స్ఫూర్తిను కలిగించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక కన్వీనర్ ఎ.సింహాచలం, రాంబాబు, సాయికృష్ణ, పవన్, షణ్ముఖ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న జనార్ధనరావు

రాష్ట్ర భవిష్యత్ కోసమే పొత్తు

ప్రజాశక్తి- కవిటి

రాష్ట్ర భవిష్యత్తే లక్ష్యంగా టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఏర్పడినట్టు ఎమ్మెల్యే బెందాలం అశోక్ తెలిపారు. మండలం రామయ్యపుట్టుగలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జగన్ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు కేంద్ర సహకారం అవసరమన్నారు. గతంలో కేంద్రంలోని సంకీర్ణ ప్రభుత్వాల్లో పనిచేసిన టిడిపి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసినట్టు తెలిపారు. సమావేశంలో టిడిపి నాయకులు బెందాలం రమేష్, సూరాడ చంద్రమోహన్, మనిచంద్ర ప్రకాష్ పాల్గొన్నారు.

టెక్కలి: రాష్ట్ర భవిష్యత్ కోసమే పొత్తని టిడిపి నాయకులు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల అధ్యక్షులు బగాది శేషగిరి, పినకాన అజయ్‌కుమార్, జీరు భీమారావు, బోయిన రమేష్, జనసేన నాయకులు కణితి కిరణ్‌కుమార్, బిజెపి నాయకులు నడూపూరు లక్ష్మీనారాయణ, చాపర గణపతి, హనుమంతు రామకృష్ణ, పాల్గొన్నారు.

కవిటి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

మోడల్ ఫౌండేషన్‌కు మూడు స్కూళ్లు ఎంపిక

మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రవ్యాప్తంగా 40 ఫౌండేషన్ మోడల్ స్కూళ్లను ప్రభుత్వం ఎంపిక చేసిందని, వాటిలో జిల్లాలోని గార మండలం కె.మత్స్యలేశం, కొత్తూరు మండలం బమ్మిడి, శ్రీకాకుళం నగరంలోని వరం స్కూళ్లు ఎంపికైనట్లు సమగ్ర శిక్షా అభియాన్

జిల్లా అకడమిక్ మోనటరింగ్ అధికారి లక్ష్మీనారాయణ

జిల్లా అకడమిక్ మోనిటరింగ్ అధికారి గుంట లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ మేరకు కె.మత్స్యలేశం పాఠశాలను శుక్రవారం సందర్శించారు. గ్రామస్తులతో, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో, అంగన్వాడీ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడల్ ఫౌండేషన్ స్కూళ్ల ఎంపిక కావడానికి గ్రామస్తుల భాగస్వామ్యం తోడ్పడిందన్నారు. పాఠశాలలో ఫౌండేషన్ నుంచి ఇంటర్మీడియట్ వరకు అభివృద్ధి చేసుకునేలా విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ లలిత, ప్రతినిధి ఎర్రన్న, ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి- బూర్జ

మండలంలోని మామిడివలసలో బూర్జ పిహెచ్‌సి ఆధ్వర్యంలో 104 వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారి రాజశేఖర్ 54 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధిక ఉష్ణోగ్రతల వలన తీవ్ర ఇబ్బందులు ఉంటాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పిఒ అలేఖ్య, ఎఎన్ఎం లత, డిఇఒ వెంకటరమణ, ఫైలెట్ అసిరి నాయుడు, ఆశవర్కర్లు పార్వతి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు రాజశేఖర్

న్యాయ సాధన సభకు తరలి రావాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన న్యాయ సాధన సభకు ప్రజలు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు పిలుపునిచ్చారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్‌షర్మిల ఆధ్వర్యాన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ న్యాయ సాధనసభ పోరాడుదాం సాధిద్దాం... నిర్మిద్దాం బహిరంగ తృష్ణ మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను గంప గుత్తిగా అమ్మేస్తుంటే... రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలకు చలనం లేకుండా పోయిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలికి మద్దతు ఇవ్వడం రాష్ట్ర ప్రయోజనాలను, భవిష్యత్‌ను తాకట్టు పెట్టడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రాకు ప్రత్యేక హోదా, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ నిలిపివేత, పోలవరం ప్రాజెక్టు పూర్తి, విభజన హామీలను అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. దీనిపై రాహుల్ గాంధీ చాలా స్పష్టమైన హామీ ఇదివరకే ఇచ్చారని తెలిపారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

ఒత్తిడిని అధిగమిస్తే విజయం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

పదో తరగతి విద్యార్థులు ఒత్తిడిని అధిగమించాలని సర్పంచ్ గూడ గిరిజ అన్నారు. శుక్రవారం గరుడభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చాలన్నారు. పరీక్ష గదిలో ప్రశాంతంగా కూర్చొని తెలిసిన సమాధానాలను ముందు రాయాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హల్ టిక్కెట్లుతో పాటు పెన్నులు, పెన్సిల్, అట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దిలీప్ కుమార్ సాహు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్పులను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి- టెక్కలి

సహకార సంఘాలను, కో-ఆపరేటివ్ వ్యవస్థను బలోపేతం చేసే విధంగా సహకార వ్యవస్థను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సహకార శాఖ కో-ఆర్డినేటర్ ఎస్.టి.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక కో-ఆపరేటివ్ బ్యాంకులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ ఒత్తిళ్లకు తలోగ్గకుండా బాధ్యతలను చట్టపరంగా నిర్వహించాలన్నారు. ఆదాయ వనరులు పెంచుకునే విధంగా విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డిసిసిబి సిఇఒ వరప్రసాద్, జిల్లా సహకార అధికారి సుబ్బారావు, డివిజన్‌లో గల ప్రాథమిక వ్యవసాయపరపతి సంఘ పాలకవర్గ సభ్యులు సిఇఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

అక్రమ నియామకాలు రద్దు చేయాలి

ప్రజాశక్తి- టెక్కలి

సోమవారం నుంచి జరగనున్న పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో సంబంధింత పరీక్షా కేంద్రాలకు సిబ్బంది నియామకాల్లో ఆక్రమాలు చోటు చేసుకున్నాయని వాటిని జిల్లా విద్యాశాఖాధికారులు పరిశీలించి సవరణలు చేపట్టి ఉపాధ్యాయుల హక్కులను కాపాడాలని యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కురమాన దాలయ్య అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వజ్రపుకొత్తూరు మండలం బెండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 మంది ఉపాధ్యాయులున్నారని వీరిలో ఒక ఉపాధ్యాయురాలు మెటర్నిటీ లీవ్‌లో ఉన్నారని, 8 మంది ఉపాధ్యాయుల్లో నలుగురు ఉపాధ్యాయులను డిపార్టుమెంట్ అధికారులుగా నియమించడంలో ఆంతర్యమేమటని ప్రశ్నించారు. దీనిపై జిల్లా విద్యాశాఖాధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని దాలయ్య కోరారు.

సైనిక్ స్కూల్‌కు ఉషోదయ విద్యార్థి

ప్రజాశక్తి: అఖిల భారత సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో లట్టిగాం సాయి ఉషోదయ స్కూల్ 6వ తరగతి చదువుతున్న కాపుతెంబూరుకు చెందిన కొల్లి షణ్ముకరావు అర్హత సాధించినట్టు ప్రిన్సిపాల్ సింగుపురం కూర్మారావు తెలిపారు. విద్యార్థుల పోటీ పరీక్షల కోసం పాఠశాల తరపున ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నా మన్నారు. ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

చిలకలూరిపేట సభను విజయవంతం చేయాలి

నరసన్నపేట: చిలకలూరుపేట వద్ద ప్రధాని మోడీ నిర్వహించనున్న శంఖారావం సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బగ్గు బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు. నరసన్నపేట టిడిపి అభ్యర్థిగా ఎన్నికైన రమణమూర్తికి టిడిపి కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జి.భాగ్యలక్ష్మి, బలగ ప్రవీణ్ కుమార్, జల్లు చంద్రమౌళి, భైరి భాస్కర్, శిమ్మ చంద్రశేఖర్, ఎం.వెంకట అప్పలనాయుడు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్ : ఈ నెల 17న చీలకలూరిపేటలో ప్రధాని మోడీ నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని విజయనగరం జిల్లా బిజెపి అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్) ఒక ప్రకటనలో కోరారు.

పాతపట్నం టిడిపిలో ఉత్కంఠ

పాతపట్నం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాలను వెల్లడించిన వేళ పాతపట్నం నియోజకవర్గంలోని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించకపోవడంతో ఉత్కంఠ నెలకుంది. మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ సీనియర్ నాయకుడు మామిడి గోవిందరావు మద్దతుదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు. వీరు ఇరువురిపై మూడుసార్లు ఐవిఆర్ కాల్స్ కూడా అధిష్టానం చేసి పరీక్షించారు. శనివారం ఎన్నికలకు షెడ్యూల్ రానున్నండడంతో ఎవరిని అందరిలోనూ టెన్షన్ మొదలైంది. వెంకటరమణ కుటుంబ సభ్యులు చంద్రబాబునాయుడుకు, కింజరాపు కుటుంబ సభ్యులకు అతి సన్నితులు. గోవిందరావు నారా లోకేష్ సన్నిహితులు, ప్రతి విషయంలోనూ వెళ్లి లోకేష్‌ను కలుస్తుండేవారు. ఇక అధిష్టానం తుది నిర్ణయంపై పాతపట్నం నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆశతో ఎదురు చూస్తున్నారు.

అరసవల్లి సందర్శన

శ్రీకాకుళం అర్బన్ : అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని కేంద్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి ఎం.వి.రావు శుక్రవారం సందర్శించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతించారు. స్వామివారి సేవల్లో పాల్గొన్న అనంతరం అనివేటి మండపంలో ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ శేష వస్త్రాన్ని కప్పి చిత్రపటం అందజేశారు.

విద్యతోనే భవిష్యత్

నందిగాం: విద్యతోనే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని పాఠశాల హెచ్ఎం వై.హరిబాబు అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫేర్వెల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ నేటి బాలురు రేపటి పౌరులుగా ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాము, సూర్యనారాయణ, శ్రీనివాసరావు, అప్పారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థినులు